# పల్లెటూళ్లు

## బుచ్చి.

'చీదపిల్లంవిధి 'వారు 1945-46 సంవత్సరానికి రు 790-12-0 లు వసూలుచేసి రు 844-1-0 లు ఉచితవేతనాలక్రింద యిచ్చారు. —కోశాధికారి.

* * *

మొన్న తిరునాళ్లకు కాంగ్రెసువిద్యార్థులు రథానికి మూడురంగుల జండాగట్టి 'గోవింద 'లకు బదులు జాతీయనినాదాలు మోగ్రించినారు. —రఘురామిరెడ్డి.

## కందుకూరు.

అనేకకారణాలవల్ల ఆగిన పశువులసంత, వస్తు ప్రదర్శనము యీనెల 28, 29, 30 తేదుల్లో తప్పక జరుగుతుంది. అందరురాండి. —పెదమాల్లనార్యులు.

## కాళహస్తి.

త్యాగమూర్తి, కాంగ్రెసుభక్తుడు సుబ్బరామిరాజు జైలునుండి విడుదలైవచ్చారు. పౌరులంతా అమితోత్సాహంతో ఊరేగింపుచేసి కొనియాడినారు.

—ధర్మారావు.

* * *

1936 లో నెహ్రూగారిచే శంకుస్థాపనజరిగిన కాంగ్రెస్‌భవనం యిప్పటికీ పూర్తిగాకుండుట శోచనీయం. ఆపనిపూర్తికి ఇప్పటికైనా అందరూ సాయం చేయండి. —ఆర్. వి. సుబ్బారావు.

## రాపూరు.

11-4-46 తేదిన "గోశాల"ను గూడూరు సబ్ కలెక్టరుగారు తెరచారు. ఆనేకులు విరాళాలిచ్చారు గోసంరక్షణ విషయంమీద పలువురుపన్యసించారు. మనదేశ సౌభాగ్యానికి ఆధారమగు గోవుల బాగోగులనుజూడ నిశ్చయించిన రాపూరుపౌరులు ప్రశంసనీయులు.

* * *

దీనితోబాటు చిత్రలేఖన ప్రదర్శనంగూడ జరిగింది. చాలచోట్లనుండి విచిత్రమైన చిత్రలేఖనములొచ్చాయి. ప్రాకృతికవిద్యల పోషించు ఉత్సాహం యీపౌరులకుండుట యెన్నదగినది. (ఓ. వి.)

## రామగోవిందాపురం.

కనిగిరితా॥ రామగోవిందాపురం గ్రామంలో బీద విద్యార్థులకు ఉచితభోజనానికి ఒక బోర్డింగుహోం వున్నది. విద్యాభిమానులు ప్రోత్సాహమివ్వండి.

—యస్. వెంకటసుబ్బారావు.

## అడుసుమిల్లి.

17 తేది కాంగ్రెసుసభలో యిప్పటి బ్రిటిష్ రాయబారం విఫలమైతే కడపటిపోరాటానికి సిద్ధంగావుండాలని కారంచేటి విశ్వనాథంగారు ఉద్బోధించారు.

—నాదెండ్ల బాలయ్య.

## చింతోపు.

రోడ్డుమీదిచెట్లు లెసకొటుతున్నారు. గ్రామాధికార్లు, లోకల్‌ఫండువారు నిద్రపోతున్నారు. వీరు చెట్లయ్యాలవి! —దాటసారి.

## మర్లపూడి.

'పత్రికలో నామీదవేయించావు'అని కిర్పనాయిల్ పోయకుండా సతాయిస్తున్నావే. ఈరోజుల్లో ఎక్కడ యేమి అక్రమం జరిగినా అదికొర్లు పూరుకోరు. ఇప్పటికైనా తెలుసుకోండి కిర్పనాయిల్‌డీలరుగారూ!

—పౌరుడు.

## గ్రిద్దలూరు.

మావూర్లో 123 యిండ్లు కనుంబడి మేము అష్ట కష్టాలపడుతున్నాం. అందరూ ఆదుకోండి నాయనరా! పెక్‌స్టయిల్‌గారు కోటాకొంచెం యెక్కించి యివ్వండి. —పౌరుడు.

## యల్లాయపాలెం.

ఏడాదిసర్పంచరచినా పెద్యమైల్లినుండి తెలిసినా పాములసర్పయ్యాశిష్యుడు శ్రీ టి. బి. రామసింగు గారు వెమ్మదిచేస్తున్నారు. —పౌరుడు.

## పొదిలి.

20 తేదినుండి యీగ్రామ జమీన్‌రైతులాయీకా జమానులు దాదాపు 20 మంది సమ్మెప్రారంభించారు. వారికీశం పంచాయతి కుప్పానిచితంలో నాల్గవవంతు కూడాలేదని, పేదకుటుంబాలుగడవటం దుర్లభమని, వెంకటగిరికి రిజిష్టరుపుత్తరంద్వారా తెలియజేసినన్నారు. స్థానికఅధికారవర్గానికి ఒకమెమోరాండము నందజేశారు. అసలు జీతము రు 6 లు. ప్రార్థనచేయగా సంవత్సరాన్నుండి ఒక్కరూపాయ హెక్కించారు. వారిస్థానంలెన్నిమార్లుచెప్పుకున్నా, కనీసపుకోర్కెలం తెలుపుకున్నా వినేవారగుపడలేదు. —ఒ. వి.

## విద్యార్థి కాంగ్రెస్.

### గుంటూరుజిల్లా కార్యవర్గము,

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము యీనెల 7 తేది జి. నారాయణప్ప (జిల్లావిద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులు) గారి అధ్యక్షతన సమావేశమై స్వర్గీయ భాస్కరరావు అకాలమరణానికి తమసానుభూతిని తెలియజేస్తూ, మద్రాస్ రాష్ట్ర ప్రధానిగా ప్రకాశంగారిని ఎన్నుకోవాలని, యింటర్, స్కూల్‌ఫైనల్ పరీక్షఫలితాలు ఎక్కువ జేయాలని, సెలవి దినాల్లో విద్యార్థులు నిర్మాణకార్యక్రమాన్ని కొనసాగించాలని తీర్మానించారు.

### ఇంటర్ పరీక్ష పత్రాలు.

ఈసంవత్సరం యింటర్‌మీడియట్ పబ్లిక్ పరీక్షలో లెక్కల మొదటి పేపరు, కెమిస్ట్రి రెండవ పేపరు, చాలాకఠినంగా, ఎప్పటి మాదిరిగాగాక క్రొత్తపంథాలో విద్యార్థులను మోసపుచ్చటానికిచ్చినట్లుగావుంది, దీనివలన చాలామంది విద్యార్థులు సరిగావ్రాయలేకపోయారు. యీరకంగా విద్యార్థులను మధ్యపరచటంలో పరీక్షకులభావం ఏమిటో? అప్రకటితమైనది. చెముటార్చి తమబిడ్డల చదివించు తలిదండ్రులకే దీనిలోని కష్టం బోధపడుతుంది. యిది యూనివర్సిటీ అధికారులు గమనించి ఎక్కువమంది విద్యార్థులను ప్యాసు చేయాలని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కోశాధికారి ఎ. వీరాచారిగారు వ్రాస్తున్నారు.

## రంగాగారి లండన్ ప్రయాణం.

ప్రపంచ రైతుమహాసభ లండన్‌లో జరుగబోవుతున్నది. దీనికి భారతదేశం తరపున ఆచార్య రంగాగారికి ఆహ్వానంపంపారు. శ్రీ రంగాగారు మేనెల మొదటివారంలో లండన్ ప్రయాణమై వెళ్తారట.

ఇటీవల జైలునుండి విడుదలైనప్పటినుండి మరొక్కమారు యూరప్, అమెరికాలకువెళ్ళి, అంతర్జాతీయ రైతుసంఘము స్థాపించేవిషయమున్నూ, ధనిక ప్రజాస్వాతంత్ర్య సంఘటనమును స్థాపించే విషయమున్నూ, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదించాలని, నిర్మాణాత్మకకృషి సాగించాలని, అనుకుంటున్నవిషయమే. అందువల్ల రంగాగారు మేనెలలో వెళ్ళటం నిజమేకావచ్చు.

రంగాగారు 1942 వుద్యమ జైలు జీవితంలో ప్రపంచ ధనికవాదము, సామ్రాజ్యవాదములకు ప్రపంచరైతాంగముయొక్క సవాలు అను రెండువేల పేజీల ఉద్గ్రంథంవ్రాశారు. దానిలో ప్రపంచ రైతాంగం (స్వతంత్ర దేశాలలోసైతం) ఎలా దోపిడి చేయబడుతున్నదో నిరూపించి, ఏ ఒక్కవర్గ రాజ్యాధిపత్యముగూడ, శాంతిదాయకముకాదనీ, శ్రమజీవులందరి, అనగా, రైతు, కూలీ, మధ్యతరగతి వర్గముల సంయుక్త రాజ్యాధికారమే సర్వజన శ్రేయోదాయకమని నిరూపిస్తూ, 'రైతాంగ ఆర్థిక పీడనమును రూపుమాపాలంటే, ప్రపంచ ధనికవాద, సామ్రాజ్యవాదములతోపాటు, వర్గ నియంతృత్వాధికారములనుగూడా యెదుర్కొని 'ప్రపంచ రైతుకూలీ ప్రజారాజ్యాలను స్థాపించాలని నిరూపించారు.

రేపు లండన్‌లోజరుగు ప్రపంచ రైతుమహాసభలో రంగాగారు తమ యీ 'గాంధేయవాదమును' అందరిచేత వప్పించుటకు కృషిచేస్తారు. ఇప్పటికే చాలాదేశాలవారు యీ సూత్రమును చూచాయగా అంగీకరించారు.


# ది వ్యాన్‌గార్డ్
## ఇన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్
హెడాఫీస్ : మద్రాసు.

★

మంచిజీతం వగైరా యేర్పాట్లతో నెల్లూరు జిల్లాలో పలుకుబడి, సమర్థతగల ఏజంట్లు, ఇన్‌స్పెక్టర్లు మాకు కావలెను. వెంటనే వ్రాయండి:

శ్రీ కె. యల్. యన్. రావు లేక శ్రీ హెచ్. డి. రాజాగారు
చీఫ్ ఏజంటు ★ జనరల్ మేనేజరు
నెల్లూరు. మదరాసు.

# హిమగిరితైల


స్టాకిస్టులు:— పి. సుబ్బారావ్ అండ్ సన్సు, ట్రంకురోడ్డు—నెల్లూరు.
డాక్టర్ కె. సుబ్బరామయ్య, ఎల్. ఎం. పి., కావలి.

# మాధవదాసు చరిత్ర
తిరుమంత్ర హరికథ
— బీరి వీరరాఘవదాసుగారిచే —
★ వెల 0—12—0 ★
అచ్చునుండి యిప్పుడే వచ్చినది.
వలయువారు : వి. వి. నాయుడు & సన్సు
ట్రంకురోడ్డు, నెల్లూరు. (వర్తకులు)



## భలే పెళ్లికి

భలేభలే చీరలు
మంచిమంచి రవికెలు

★

సిల్కులోను
వాయిల్లోను
ముద్దైన ఫ్రాకులు

★

ఇంకా:

మేజోళ్లు, బుజ్జిబుజ్జి టోపీలు, ధర్మాఫ్లాస్కులు,
ఇంగ్లీషద్దములు, కత్తెలు, గాజుగిన్నెలు,
బొంబాయిఫ్యాషన్‌గాజులు, ఎలిగెంటుఫ్యాన్సీప్రైజుసామాన్లు,
పాకెట్‌స్టవ్‌లు, కోల్‌లైటర్లు, లెదర్‌సూట్‌కేసులు,
పెన్సిళ్ల కందోగ్రిలువి, రకరకాల కిస్మత్ ఫైల్సు—
యివీ చాలకుంటే

మిగతవి వచ్చేసారి చెబుతాం.

### ఎలిగెంటు స్టోర్సు
నెల్లూరు.

## శుభాశీస్సులు.

★

వధూవరులు మా వస్త్రాలంకారా
నందంతో తొలిచూపులు చూచు
కొనువేళ- అదే వివాహసమ
యంలో మా హృదయపూర్వక
ఆశీర్వాదములు.

★

### స్వదేశీ స్టోర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు

ప్రొప్రయిటర్సు
రాయవరపు శంకరయ్యా అండ్ సన్సు

# అబ్బ! భలే వున్నది!!

చూచి తీరవలసిన చిత్రం ★ ఆరితేరిన నటులు

25-4-46 నుండి
రెండోవారం
నెల్లూరు-కొత్తహాల్లో

20-4-46 నుండి
మచిలీపట్నం-
మినర్వాటాకీస్




27-4-46 నుండి
గుంటూరు-
సరస్వతీ టాకీస్

**FAMOUS FILMS CIRCUIT**

NELLORE BEZWADA GUNTAKAL

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.